## జిల్లా కలెక్ట ర్ వారి కార్యాలయము, కృష్ణాజిల్లా

## ఉమ్మడి కృష్ణాజిల్లా లోని వివిధ శాఖలలో విభిన్న ప్రతిభావంతులకు (దివ్యాంగులకు) కేటాయించబడిన వివిధ ఉద్యోగాల నియామకపు ప్రకటన 2025-26

ఆర్.సి.నెం. **C / 14 / 2025**

**నోటిఫికేషన్ నెం. 1/2025-26** — తేది.05-03 -2026.

వివిధ శాఖలలో బ్యాక్ లాగ్ ఉద్యోగ నియామకం గురించి ఉమ్మడి కృష్ణాజిల్లా కు చెందిన అర్హులైన నిరుద్యోగ విభిన్న ప్రతిభావంతుల (దివ్యాంగుల) నుండి ఈ క్రింద తెలిపిన వివిధ కేటగిరీలకు రిజర్వ్ చేయబడిన 38 బ్యాక్ లాగ్ పోస్టులకై దరఖాస్తులు ఆహ్వానించడమైనది. దరఖాస్తు చివరి తేది :30 -03 - 2026 సాయంత్రం 5-00 గం.ల లోపు. దరఖాస్తు చేసే నాటికి అభ్యర్థి వయస్సు 18 సంవత్సరముల పైబడి తేది: 01-07-2026 నాటికి 52 (42 +10) సంవత్సరములు దాటి ఉండరాదు. (G.O.Ms.No.: 109, Dt: 08-10-2025 of the General Administration (SER.A) Dept and G.O.Ms.No.19, Dt: 02-08-2021 of the Department for Women, Children, Differently Abled and Senior Citizens (Prog.II) ).

ఈ క్రింది ప్రకటించిన ఖాళీలు అన్నియు పూర్తిగా ఉమ్మడి కృష్ణాజిల్లా స్థానికత కలిగిన వారికి మాత్రమే ఇవ్వబడును.

| క్ర. సం. | పోస్టు పేరు | దివ్యాంగ కేటగిరి వారీగా ఉద్యోగ ఖాళీల సంఖ్య (సుమారుగా) | | | | | కావలసిన విద్యార్హతలు / ఎంపిక విధానము |
|---|---|---|---|---|---|---|---|
| | | అంధులు | బధిరులు | శారీరక వైకల్యము కలిగిన వారు | ఆటిజం, మేధో వైకల్యం, నిర్దిష్ట అభ్యాస వైకల్యం, మానసిక అనారోగ్యం మరియు బహుళ వైకల్యాలు | మొత్తము | |
| అ) గ్రూపు – 4 (డి.యస్.సి) : | | | | | | | |
| 1. | జూనియర్ అసిస్టెంట్ (జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్) | 4 (జనరల్) | 4 (జనరల్) | 2 (జనరల్) | 1 (జనరల్) | 11 (జనరల్) | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు కంప్యూటర్ ఆటోమేషన్ పరిజ్ఞానము. |
| 2. | జూనియర్ ఆడిటర్ | 1 (జనరల్) | - | - | - | 1 (జనరల్) | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు కంప్యూటర్ ఆటోమేషన్ పరిజ్ఞానము. |
| 3. | టైపిస్ట్ (జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్) | - | 1 (జనరల్) | - | - | 1 (జనరల్) | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు కంప్యూటర్ ఆటోమేషన్ పరిజ్ఞానము. (G.O.Ms.No. 26, Dated.12.03.2024 of the General Administration (SER.B) Department) |
| 4. | మెటర్నిటీ అసిస్టెంట్ | - | 1 (స్త్రీ) | - | - | 1 (స్త్రీ) | ఇంటర్మీడియట్ నందు ఉత్తీర్ణతతో పాటు ఏ.యన్.యం కోర్సు నందు ఉత్తీర్ణత. |
| | **మొత్తం** | **5** (జనరల్) | **6** 5 - (జనరల్) 1 – (స్త్రీ) | **2** (జనరల్) | **1** (జనరల్) | **14** 13 - (జనరల్) 1 – (స్త్రీ) | |
| ఆ) గ్రూపు – 4 మినహా (ఓ.డి.యస్.సి) : | | | | | | | |
| 1. | మెసెంజర్ | - | 1 (జనరల్) | - | - | 1 (జనరల్) | 7 వ తరగతి ఉత్తీర్ణత |
| 2. | ఆఫీస్ సబార్డినేట్ | 5 (జనరల్) | 3 (జనరల్) | 2 (జనరల్) | 1 (జనరల్) | 11 (జనరల్) | 7 వ తరగతి ఉత్తీర్ణత |
| 3. | సప్లయర్ | 1 (జనరల్) | - | - | - | 1 (జనరల్) | 7 వ తరగతి ఉత్తీర్ణత |
| 4. | సానిటరీ మేస్త్రి | 1 (జనరల్) | - | - | 1 (జనరల్) | 2 (జనరల్) | 7 వ తరగతి ఉత్తీర్ణత |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 5. | హెల్పర్ | - | 1 (జనరల్) | - | - | 1 (జనరల్) | 7 వ తరగతి ఉత్తీర్ణత |
| 6. | డ్రైన్ మెన్ | - | 1 (జనరల్) | - | - | 1 (జనరల్) | 7 వ తరగతి ఉత్తీర్ణత |
| 7. | ఆయా | - | 1 (స్త్రీ) | - | - | 1 (స్త్రీ) | 7 వ తరగతి ఉత్తీర్ణత |
| 8. | వాచ్ మెన్ | 1 (జనరల్) | - | - | - | 1 (జనరల్) | 5 వ తరగతి ఉత్తీర్ణత |
| 9. | స్వీపర్ | 1 (జనరల్) | - | - | - | 1 (జనరల్) | స్థానిక భాషలు చదువుట మరియు వ్రాయుట |
| 10. | క్లీనర్ | 1 (జనరల్) | - | - | - | 1 (జనరల్) | స్థానిక భాషలు చదువుట మరియు వ్రాయుట |
| 11. | పి.హెచ్. వర్కర్ | 1 (జనరల్) | - | - | 1 (జనరల్) | 2 (జనరల్) | స్థానిక భాషలు చదువుట మరియు వ్రాయుట |
| 12. | నాన్ పి.హెచ్. వర్కర్ | - | - | 1 (జనరల్) | - | 1 (జనరల్) | స్థానిక భాషలు చదువుట మరియు వ్రాయుట |
| మొత్తం | | 11 (జనరల్) | 7<br>6- (జనరల్)<br>1 – (స్త్రీ) | 3 (జనరల్) | 3 (జనరల్) | 24<br>23- (జనరల్)<br>1 – (స్త్రీ) | |

<u>ముఖ్య సూచనలు:</u>

1) దరఖాస్తు చేసే నాటికి అభ్యర్థి యొక్క వయస్సు 18 సంవత్సరములు పైబడి తేది: 01.07.2026 నాటికి 52 (42+10) సంవత్సరములు దాటి ఉండరాదు.

2) దృష్టిలోపం (అంధులు), శారీరక (చలన), మరియు ఆటిజం, మేధో వైకల్యం, నిర్దిష్ట అభ్యాస వైకల్యం, మానసిక అనారోగ్యం మరియు బహుళ వైకల్యాలు గల వారైతే వైకల్య శాతం కనీసం 40 శాతం ఉండవలెను. బధిరుల విషయంలో దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం రెండు చెవులలో స్పీచ్ ఫ్రీక్వెన్సీ లో 70 db వినికిడి లోపం ఉన్న వ్యక్తులు మరియు వినికిడి కష్టమ్ అనగా రెండు చెవులలో స్పీచ్ ఫ్రీక్వెన్సీ 60 db నుండి 70 db వినికిడి లోపం ఉన్న వ్యక్తులు.

3) దరఖాస్తుతో పాటు 1) పుట్టిన తేది ధృవపత్రము, 2) రీవెరిఫికేషన్ సదరం సర్టిఫికేట్ అది లేని యెడల ప్రస్తుతం ఉన్న సదరం వైద్య ధృవీకరణ పత్రము, 3) విద్యార్హతల ధృవీకరణ పత్రములు, 4) ఎంప్లాయిమెంట్ కార్డ్, 5) 1వ తరగతి నుండి 10 వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, 6) కుల ధృవీకరణ పత్రం, 7) స్థిర నివాస ధృవీకరణ పత్రము, 8) రేషన్ కార్డ్, 9) ఆధార్ కార్డ్ స్వీయ ధృవీకరణతో జత పరచవలెను. పాస్ పోర్ట్ సైజు ఫోటో దరఖాస్తుకు అతికించవలెను. ధృవపత్రములు జత చేయబడని దరఖాస్తులు తిరస్కరించబడును.

4) <u>ఎంపిక విధానం</u>: అ) గ్రూపు – 4 (డి.యస్.సి) నందు చూపిన పోస్టులకు సంబంధిత విద్యార్హత లో సాధించిన మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపిక చేయబడును మరియు క్రమ సంఖ్య. (1) నుండి (3) వరకు పోస్టులకు జిల్లా కలెక్టర్ వారిచే నిర్వహించు Proficiency in office automation with usage of Computers and Associates software test ఉత్తీర్ణత సాధించవలెను. అభ్యర్థులకు మెరిట్ సమానంగా వచ్చినచో అధిక అంగవైకల్యము గల అభ్యర్థులకు ఎంపికలో ప్రాధాన్యత కల్పించబడును.

ఆ) గ్రూపు – 4 మినహా (ఓ.డి.యస్.సి) నందు చూపిన పోస్టులకు అభ్యర్థుల వయస్సు, అంగవైకల్యం మరియు ఎంప్లాయిమెంట్ సీనియారిటీకి మార్కులు కేటాయిస్తూ మెరిట్ నిర్ణయించబడుతుంది.

5) కనీస విద్యార్హత/ సాంకేతిక విద్యార్హతలకు సంబంధించిన ఉత్తీర్ణత మార్కుల ధృవీకరణ పత్రములు తప్పని సరిగా జతపరచవలెను. అట్లు జత చేయబడని దరఖాస్తులు తిరస్కరించబడును.

6) అభ్యర్థులు స్థానికతకు సంబంధించి 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివిన జిల్లాను స్థానిక జిల్లాగా పరిగణించబడును. ప్రత్యేక పాఠశాలల్లో చదివిన అంధులు మరియు బధిర అభ్యర్థులు స్థానికతకు సంబంధించి వారి

యొక్క తల్లిదండ్రుల స్థిర నివాసమును (ధృవీకరణ పత్రం ద్వారా) అభ్యర్థుల యొక్క స్థానిక జిల్లా పరిగణించబడును. ఒక వేళ పాఠశాలల్లో చదవని పక్షంలో ఆ ఏడు సం. కాలానికి సంబంధించి తత్సంబంధిత తహసిల్దార్ చే ధృవీకరణ పత్రము జతచేయాలి.

7) ప్రభుత్వము నియమించిన రాష్ట్ర స్థాయి అప్పిలేటు ట్రిబ్యునల్ / మెడికల్ బోర్డు వారు ధృవీకరించిన అంగవైకల్య శాతమును మాత్రమే పరిగణలోనికి తీసుకొని నియామకం చేయబడును.

8) అర్హత లేని మరియు అసంపూర్తి ధరఖాస్తులపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.

9) ఏ పోస్టునకు ఎంపిక అయిన అభ్యర్థి అట్టి ఉద్యోగానికి సంబంధించిన విధులు తానే ఖచ్చితముగా నిర్వర్తించవలసి ఉంటుంది. విధి నిర్వహణలో వైకల్యము కారణము చూపి విధులు నిర్వహించలేను అనరాదు.

10) ఏ కారణం చేతనైన ప్రకటించిన అభ్యర్థి తిరస్కరణకు గురైతే మెరిట్ లిస్టు లోని తర్వాత అభ్యర్థిని పరిగణ లోనికి తీసుకొనబడుతుంది.

11) ఇది వరకే ప్రభుత్వ ఉద్యోగులైన అభ్యర్థులు ఈ ప్రకటనను అనుసరించి ధరఖాస్తు చేయదలచినచో సంబంధిత అధికారి అనుమతి పత్రము (NOC) తో మాత్రమే ధరఖాస్తు చేసుకొనవలెను. లేనియెడల ధరఖాస్తు తిరస్కరించబడును.

12) ఈ ప్రకటనలో చూపబడిన ఉద్యోగ ఖాళీల సంఖ్య సుమారుగా చూపబడింది. చూపబడిన ఖాళీల సంఖ్య పెరగవచ్చును లేదా తగ్గవచ్చును లేదా పూర్తిగా రద్దు చేయు అధికారము జిల్లా కలెక్టర్ వారికి కలదు.

13) పూర్తి చేయబడిన ధరఖాస్తులు సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం, కలెక్టర్ వారి కార్యాలయ ఆవరణము, చిలకలపూడి, మచిలీపట్నం అను చిరునామాకు కార్యాలయపు పని దినములలో తేది. **30 - 03** - 2026 సాయంత్రం గం.5.00 లోపు స్వయంగా గాని లేదా పోస్టు ద్వారా గాని అందజేయవలెను. గడువు తేది తదుపరి అందిన ధరఖాస్తులు స్వీకరించబడవు.

14) కవరు మీద "విభిన్న ప్రతిభావంతుల బ్యాక్ లాగ్ ఉద్యోగము పేరు ............................ కొరకు" అని వ్రాయవలెను. ప్రతి పోస్టునకు పేరు పేరుగా ధరఖాస్తు చేయవలెను.

15) ఉద్యోగ ప్రకటన, సూచనలు మరియు ధరఖాస్తు నమూనా జిల్లా వెబ్ సైట్ https://krishna.ap.gov.in నందు నోటిసులలో పొందవచ్చును.

(శ్రీ డి.కె. బాలాజీ, ఐ.ఎ.యస్.)
జిల్లా కలెక్టర్, కృష్ణా జిల్లా

Digitally signed by
DASALUKUNTE KRISHNAIAH SETTY BALAJI
Date: 05-03-2026 18:02:58

## దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల ప్రత్యేక నియామకాల కొరకు ధరఖాస్తు - 2025-26

**జిల్లా కలెక్టర్, కృష్ణాజిల్లా గారికి**

....................................... ఉద్యోగం కొరకు దరఖాస్తు

అభ్యర్థి
పాస్‌పోర్ట్ సైజు
ఫోటో, ఫోటోపై
అభ్యర్థి సంతకం

1. అభ్యర్థి పూర్తిపేరు (విడి అక్షరాలలో ఇంటి పేరుతో సహా) :
2. తండ్రి / భర్త పేరు :
3. పుట్టిన తేది మరియు 01.07.2026 నాటికి వయస్సు :
4. లింగము (స్త్రీ / పురుషులు) :
5. జన్మస్థలము :
6. శాశ్వత చిరునామా :
7. ప్రస్తుత చిరునామా :
8. కులము : మొబైల్ ఫోన్ నెం.:
9. దివ్యాంగత్వ వివరములు (✓) :
   I) ఎ) అంధులు-VH (  ) బి) బదిరులు-HH (  ) సి) శారీరక వైకల్యం కలవారు -OH (  )
   డి) ఆటిజం/మేధో వైకల్యం/నిర్దిష్ట అభ్యాస వైకల్యం/మానసిక అనారోగ్యం/బహుళ వైకల్యాలు (  )
   II) అంగవైకల్య శాతం (రీవెరిఫికేషన్ సర్టిఫికేట్ ప్రకారం అది లేనిచో ప్రస్తుత సదరం సర్టిఫికేట్ ననుసరించి) :
10. మాతృభాష :
11. ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ నెం. & తేది మరియు గడువు తేది :
12. విద్యార్హతలు :
   ఎ) సాధారణ విద్యార్హత (అకడమిక్) :
   బి) సాంకేతిక విద్యార్హత :
13. 4వ తరగతి నుండి అర్హత పరీక్ష వరకు దరఖాస్తుదారు చదివిన సంస్థ లేదా సంస్థల పేర్లు. (స్టడి సర్టిఫికెట్ జతపరచవలెను)

| పూర్తి చిరునామాతో సంస్థ పేరు గ్రామం/మండలం/జిల్లా | ప్రవేశించిన తేది | వదిలివేసిన తేది | ఉత్తీర్ణమైన తరగతి |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

14. అర్హత పరీక్ష మార్కుల వివరములు

| రిజిస్టర్డ్ నెం. | పాసైన పరీక్ష మరియు తేది | సాధించిన మార్కులు | మొత్తం మార్కులు | శాతం |
|---|---|---|---|---|
| | | | | |

ఏ మెడికల్ అథారిటి చేత నేను ప్రభుత్వ సర్వీసుకు అనర్హుడనని ఎప్పుడు ప్రకటించలేదు మరియు ఈ దరఖాస్తులో తెలిపిన వివరాలు నాకు తెలిసినంత వరకు వాస్తవమేనని ధృవీకరిస్తున్నాను.

**ప్రదేశము :**

**తేది :**

**దరఖాస్తుదారు సంతకం**